పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు




### పురాతన పాఠశాల శిధిల భవనాలను తొలగించండి

# విద్యార్థుల ప్రాణాలను కాపాడండి...

### ప్రాథమిక పాఠశాలకు కనీస వసతులు కల్పించండి...





**పెళ్లకూరు పెన్ పవర్, ఆగస్టు 12**

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం చిల్లకూరు గ్రామంలో సుమారు 65 సంవత్సరాల నాడు ప్రాథమిక పాఠశాల భవనాన్ని నిర్మించినారు. ఆ భవనం శిధిలావస్థకు చేరడంతో కొన్ని సంవత్సరాలుగా ఉపయోగించడం లేదు. ప్రాథమిక పాఠశాలను 1986- 87 లో ఆప్ గ్రేడ్ చేసి ఆరు ఏడు తరగతులు నిర్వహించేవారు. తర్వాత కాలంలో రెండు అదనపు భవనాలు నిర్వహించినారు. అయితే యుపి స్కూల్ కి బోధనా సిబ్బంది కనీస వసతుల సమకూర్చకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గి కేవలం ఒకటి నుండి ఐదు తరగతులు మాత్రమే నడుస్తున్నాయి. పురాతన పాఠశాల శిథిలావస్థలో ఉండడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు సంబంధిత ఉన్నత అధికారులకు అనేక సార్లు విజ్ఞప్తి చేసి ఉన్నారు. కానీ శిథిలావస్థలో ఉన్న పాఠశాల ని తొలగించకపోవడంతో ఇప్పుడున్న పాఠశాల గదుల నుంచే శిధిలావస్థలో ఉన్న పాఠశాల వరండా నుంచి వెళ్లవలసి వస్తుంది. ఈ పురాతన పాఠశాల గదులకి తలుపులు కూడా లేకపోవడంతో ఇక్కడ ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అంగన్వాడి పిల్లలు అటువైపుగా వెళితే పురాతన పాఠశాల కూలుతుంది ఏమో అని విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఏమవుతుందో ఏమో అని ఆందోళన చెందుతున్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా పాఠశాల దగ్గరగా ఉండడంతో పిల్లలు ఎటు పోలేని పరిస్థితి. కనీసం ఆటలు ఆడుకోవడానికి స్థలం కూడా లేదు. పాఠశాలను తొలగించడానికి గ్రామస్తులు ముందుకు వస్తే అధికారులేమో సొంత నిధులతో తొలగించమనడంతో కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రావడం లేదు. తమ పిల్లలకు ఏమైనా జరిగితే అధికారులు బాధ్యత వహిస్తారని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. పాత భవనాలను తొలగించి వెనుక వైపు ఉన్న ఖాళీ స్థలంలో నూతనంగా భవనాలు నిర్మించి ఆరు ఏడు తరగతులు కూడా గతంలో ఉన్న విధంగా యూపీ స్కూల్ చేయడంతో పాటు ముందు కూడా ఆట స్థలం చూపిస్తే బాగుంటుందని తల్లిదండ్రుల కోరుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న ప్రాథమిక పాఠశాలలో మంచినీటి బోర్ ఉన్నప్పటికీ త్రాగునీరుకు ఉపయోగకరంగా లేదు. గతంలో ఎంపీ నిధులలో పాఠశాల లోపలికి పైపులు ఏర్పాటు చేసి ఉండేది. %శ్రీక% 71 హైవే విస్తరణలో భాగంగా పైపులైన్ పోయినది. తర్వాత ఎవరు దాని గురించి పట్టించుకోలేదు. ప్రస్తుతం మరుగుదొడ్లు ఉన్న నీటి సౌకర్యం లేకపోవడంతో బోరు నుండి నీరు తెచ్చుకోవలసిన పరిస్థితి ఉంది. విద్యుత్ సౌకర్యం కూడా లేదు. హైవే వాళ్ళు రోడ్డు పెంచడంతో ప్రస్తుతం ఉన్న పాఠశాల కిందకు పోవడంతో వర్షపు నీరు గదులు లోపలికి రావడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడంతో, పాలకుల పట్టించుకోక పోవడంతో, పాఠశాల అభివృద్ధికి నోచుకోవడం లేదు అని ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని పాఠశాల సమస్యలను తీర్చాలని విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామస్తులు కోరుకుంటున్నారు.

### ఇది చెరువు కాదు

# సిసి రోడ్డే మహా ప్రభు

**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగస్టు 12 :**

గత పది సంవత్సరాలుగా ఏర్పేడు మండలం బండారుపల్లి మేజర్ పంచాయతీ అయినా మిల్లి వీధి కడ వీధి నడివీధి ఈ మూడు వీధులు రెండేసి మార్లు సిసి రోడ్లు వేసిన నాయకులు కానీ ఈ రోడ్లలో చిన్నపాటి వర్షం బడితే గత నెల రోజులుగా చెరువును తలపిస్తున్న రోడ్లు పంచాయతీ అధికారులు ఈ వీధుల సైడు చూసిన పాపాన పోలేదు ఈ వీధిలో ప్రజలు చెప్తే వస్తాను చూస్తాం అంటున్నారు కానీ ఏమీ చేయలేని స్థితి చెరువు కాలవలు ఉన్నా కుంటలు ఉన్న దురాక్రమంలో ఉన్నవి ఆ దురాక్రమం తొలగించి ,చెరువు కాలువకు ఈ నీటిని పంపిస్తే సమస్య తొలగుతుంది కానీ అధికారులు పట్టించుకోరు దీనికి ఎంపీ గురుమూర్తిగారు , స్పందించి లక్షల నిధులు విడుద డ్రైనేజీ చేస్తే సక్రమంగా చేయనందువలన డ్రైనేజీ వాడుకలో లేదు ఆ డ్రైనేజీ కూడా ఎక్కడుందో తెలీదు మొత్తం పూడ్చి వేసినారు దాన్ని గురించి కూడా అధికారులు పట్టించుకోరు దయచేసి ఎంపీడీవో కలెక్టర్ , స్పందించి మా సమస్యను నిల్వ ఉన్నవీధి నీటిని చెరువు కాలవ సర్వే చేసికలపాలని ఈ సమస్య నుంచి మమ్మల్ని బయటివేయాలని అధికారులను కోరుకుంటూ గ్రామస్తులు.








### గిరిజన హక్కుల పరిరక్షణకు

# పక్కా హామీ కావాలి

### మైనింగ్ బిల్లుపై ఎంపీ మద్దిల గురుమూర్తి.

**తిరుపతి/పెన్ పవర్/ఆగస్టు 12**




మైనింగ్ రంగానికి సంబంధించిన ప్రధాన సవరణలతో కూడిన మైన్స్ అండ్ మినరల్స్ సవరణ బిల్లు - 2025పై జరిగిన చర్చలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. ఈ బిల్లులోని కొన్ని అభివృద్ధి దిశగా తీసుకున్న చర్యలను స్వాగతించడంతో పాటు, కొన్ని లోపాలను హైలైట్ చేశారు. ఈ బిల్లులో ముఖ్యంగా లోతైన ఖనిజాల అన్వేషణకు 10% నుంచి 30% వరకూ లీజు విస్తరణకు అవకాశం ఇవ్వడం, స్ట్రాటజిక్ మినరల్స్‌పై అదనపు ఛార్జీల మినహాయింపు, కాప్టివ్ మైన్స్ పై విక్రయ పరిమితుల తొలగింపు, ఖనిజాల ట్రేడింగ్ కోసం మినరల్ ఎక్స్ఛేంజ్‌ల ఏర్పాటు, నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ డెవలప్మెంట్ ట్రస్ట్ మార్పు వంటి సానుకూల అంశాలు ఉన్నాయని ఎంపీ తెలిపారు. అయితే, ఈ బిల్లు గిరిజనుల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణలు పట్ల తీవ్రమైన నిర్లక్ష్యం చూపుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేసా చట్టం, అటవీ హక్కుల చట్టం, ఆర్టికల్ 338 ఏ(9) ప్రకారం గ్రామ సభల అనుమతి తప్పనిసరి అయినా, బిల్లులో వాటిని ప్రస్తావించకపోవడం బాధాకరం అన్నారు. నియంగిరి, సమతా కేసులలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులను బిల్లు విస్మరించడం ఆందోళన కలిగిస్తున్నదని ఆయన అన్నారు. నెల్లూరు జిల్లాలో అక్రమ మైనింగ్ కొనసాగుతుండగా, చట్టబద్ధంగా నడుస్తున్న మైన్స్‌ను మూసివేయడం వల్ల రాష్ట్రానికి వచ్చే ఆదాయం రూ.150 కోట్ల నుంచి రూ.40 కోట్లకు పడిపోయిందని చెప్పారు. మూతపడిన మైన్స్ పారదర్శకంగా పునఃప్రారంభం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఏపీ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా రూ.9 వేల కోట్ల నాన్-కన్వర్టిబుల్ డిబెంచర్ల జారీ చేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. దీనిలో ఆర్‌బీఐ డైరెక్ట్ డెబిట్ మాండేట్ కలిగి ఉండటం వల్ల, ప్రైవేట్ డెబెంచర్ ట్రస్టీ ద్వారా స్టేట్ కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి నేరుగా నిధులు విత్ డ్రా చేసే అవకాశం ఉందని, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 293(3) ఉల్లంఘనకు సమానమని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం సంక్షోభంలోకి వెళ్లిపోయిందని, రాజకీయ కక్ష సాధింపులకు రాష్ట్ర యంత్రాంగాన్ని దుర్వినియోగం పేర్కొన్నారు. తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికల సందర్భంగ తనపై జరిగిన దాడిని, బెదిరింపులను, ఓటు హక్కు నుంచి తమను అడ్డుకోవడాన్ని ఆయన ప్రస్తావించారు. అలాగే సహచర మిథున్ రెడ్డి అరెస్టు కూడా రాజకీయంగా ప్రేరితమైన చర్యలలో భాగమేనని విమర్శించారు. చివరగా బిల్లులోని పాజిటివ్ అంశాలను అమలు చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అవి రాజ్యాంగం, గిరిజన హక్కులు, ఆర్థిక పారదర్శకతను ఉల్లంఘించకుండా ఉండేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి మాధుర్యంగా ఉండాలే గానీ, అది న్యాయం, సమానత, ప్రజాస్వామ్యంపై దాడి అయ్యేలా ఉండకూడదని స్పష్టం చేస్తూ బిల్లుకి మద్దతు తెలిపారు.

### వెయ్యి అడుగుల జాతీయ జండాతో

# భారీ ప్రదర్శన ర్యాలీ

***తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్***









**తిరుపతి/పెన్ పవర్/ఆగస్టు 12 :**

తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందరూ ఆ దిశగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా ఆమంగళవారం ఉదయం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, టూరిజం, ఎస్.వి యునివర్సిటీ సంయుక్తంగా మహతి ఆడిటోరియం నుండి ఎస్.వి యూనివర్సిటీ స్టేడియం వరకు వెయ్యి అడుగుల భారీ జాతీయ జెండాతో విద్యార్థిని విద్యార్థులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ వెయ్యి అడుగుల త్రివర్ణ పతాక ప్రదర్శన ర్యాలీని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, కమిషనర్ ఎన్.మౌర్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం వారి ఆలోచన మేరకు ప్రతి ఊరిలో, ప్రతి జిల్లాలో, రాష్ట్ర, దేశ స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రెండు వారాల పాటు నిర్వహించుకోవాలని తెలిపారని అన్నారు. ఈ వేడుకల్లో కేవలం జెండా పట్టుకుని తిరగడమే కాకుండా దేశభక్తిని చాటాలని అన్నారు. మన పరిసరాలను, మన నగరాన్ని శుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యతని, యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వే ఫౌండేషన్ సంస్థ అందించిన వెయ్యి అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని, 2050 నాటికి మొదటి స్థానానికి చేరుకోవడానికి యువత కృషి చేయాలని అన్నారు. దేశం యొక్క పురోగతి గురించి అపోహలు తొలగించి, దేశాన్ని మొదటి స్థానంలో ఉంచడానికి తోడ్పాటును అందించాలని అన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ గతంలో కేవలం ఆఫీసులు, సంస్థల్లో మాత్రమే జెండా ఎగురవేసే వారని అన్నారు. ఇప్పుడు ప్రతి ఇంట్లో జెండా ఎగురవేసేలా ప్రోత్సహించడానికి రెండు వారాల కార్యక్రమం రూపకల్పన చేసి ప్రారంభించామని అన్నారు. సెల్ఫీ పాయింట్ వద్ద మీరు సెల్ఫీ దిగి అప్లోడ్ చేస్తే సర్టిఫికెట్ ఇస్తారని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశభక్తిని ఒక రోజుకే పరిమితం చేయకుండా, ప్రతిరోజూ మన పనుల్లో ఆ స్ఫూర్తి కనిపించేలా ఉండాలని అన్నారు. తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. కాబట్టి, ప్రతి ఒక్కరూ బాధ్యతగా నగర పరిశుభ్రతకు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్, అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పూకా విజయ్ కుమార్, డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణ, ఎస్వీయూ వైస్ ఛాన్సలర్ అప్పారావు, టూరిజం ఆర్ డి రమణ ప్రసాద్, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, జిల్లా టూరిజం అధికారి జనార్ధన్, కార్పొరేటర్లు నరసింహ ఆచారి, నరేంద్ర, రేవతి, కాంచన, కుమారి, అన్నా అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ, ఇండియా కూటమి నాయకుల అరెస్టు దారుణం షేక్.కరీముల్లా



**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 12**

లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఎంపి ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి నాయకులు ఢిల్లీలో ఎన్నికల కమిషన్ డిజిటల్ ఓటర్ లిస్ట్ ఇవ్వాలని, ఓటర్ జాబితా తప్పుల తడకతో ఉందని, దాన్ని సరి చేయాలనీ ధర్నా చేస్తున్న నాయకులను అరెస్ట్ చేయడం దారుణమని కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ షేక్ కరీముల్లా ఖండించారు. సోమవారం శ్రీకాళహస్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన పత్రికా ప్రకటనలో ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు అనేది పునాది లాంటిదని, అలాంటి ఓటు ను ఎన్నికల కమిషన్ విలువ లేకుండా చేసిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ఎన్నికల కమిషన్ బిజెపికి కాపు కాస్తున్నదని, మా నాయకుడు రాహుల్ గాంధీ అడిగిన డిజిటల్ ఓటర్ జాబితా ఎందుకు ఇవ్వడం లేదు సీసీటీవీ ఆధారాలు ఎందుకు నాశనం చేశారనీ ప్రశ్నించారు. ప్రతిపక్ష నేతలను ఎందుకు బెదిరిస్తున్నారు. ఈ ప్రశ్నలకు జవాబు ఇవ్వలేక అరెస్ట్ లు చేస్తారా, ఈ పరిణామాలు చూస్తూ ఉంటే ఎన్నికల కమిషన్, బీజేపీ ఒకటై ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాలరాస్తున్నారని ఆయన విమర్శించారు.

# ఐ లవ్ సూళ్లూరుపేట ఐకాన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ



**సూళ్లూరుపేట, పెన్ పవర్, ఆగస్టు 12**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట అటు శ్రీహరికోట రాకెట్ కేంద్రానికి ముఖ ద్వారంగా, ఫ్లెమింగో పక్షులకు విడిదిగా మరియు అందరిని చల్లగా చూసే శ్రీ చెంగాళమ్మ అమ్మవారికి పుట్టినిల్లుగా ఉన్న సూళ్లూరుపేటని అన్ని విధాల సుందరవనంగా తీర్చుదుమని స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలిపారు. సూళ్లూరుపేట హోలీ క్రాస్ సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఐ లవ్ సూళ్లూరుపేట అనే ఐకాన్ బోర్డు ని ప్రారంభించారు. సూళ్లూరుపేటని ప్రజలకు ఆహ్లాదకరమైన టౌన్ గా

అన్ని విధాల అభివృద్ధి చేస్తామని, కాళంగి నదికి ఆనుకొని ఉన్న డంపింగ్ యార్డ్ ను పూర్తిగా తీసివేసి అక్కడ పట్టణ ప్రజలకు పార్కు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని మేము అన్ని విధాల అభివృద్ధి చేస్తుంటే మాపై నిందలు వేయడం సరికాదని తెలిపారు. పై కార్యక్రమంలో తెదేపా జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఆరోగ్య అవగాహన సదస్సు

**కావలి: పెన్ పవర్ –ఆగస్టు 12**

జలదంకి మండల పరిధిలోని శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రాంగణంలో మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కార్యకర్తగా స్కూల్ కరస్పాండెంట్ అయ్యల రెడ్డి పాల్గొన్నారు. ఆశా వర్కర్ మానస ప్రభుత్వ ప్రతినిధిగా వచ్చి పిల్లలకు ఆల్బెండజోన్ 40%లీవీ% మాత్రలను విద్యార్థి, విద్యార్థులకు, ఇచ్చారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అయ్యల రెడ్డి ఈ మాత్రల ప్రాముఖ్యతను, నులిపురుగుల నిర్మూలనా క్రియను వివరించారు. క్యాంపస్ అకడమిక్ ఇంచార్జి నజీర్ మాత్రలు వేసుకునే విధానాన్ని వివరించి వారంతట వారే సంతోషంగా వేసుకునేట్లు మోటివేషన్ చేసి మింగించినారు. ఇది ఆరోగ్యవంతమైన పిల్లలుగా తయారుచేయడానికి ఏపీ ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య కార్యక్రమాలలో స్కూల్ విద్యార్థులకు, ప్రత్యేకంగా కిశోఈర విద్యార్థులకు చక్కని కార్యక్రమం అన్నారు. విద్యార్థులకు చక్కగా ఉపయోగపడే ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీ సాయి అధ్యాపక బృందం ధన్యవాదాలు తెలియజేశారు.



# ఆటో డ్రైవర్స్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ పోలీసు.









**తిరుపతి/పెన్ పవర్/ఆగస్టు 12**

జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు ఐపిఎస్ ., గారి ఆదేశాలతో నగరంలోని ఆటో డ్రైవర్స్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ పోలీసు సిబ్బంది.రైల్వేస్టేషన్, పూర్ణ కుంభం, అన్నమయ్య సర్కిల్ తోపాటు గరుడ సర్కిల్ వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు ఆటో వాహనం యొక్క సీబుక్, డ్రైవర్ యూనిఫాంనుచెకింగ్ చేయడం జరిగింది. 45 ఆటోలకు ఫైన్స్ వేయడం జరిగింది. ఇతర ప్రాంతాల నుండి తిరుమల కు వస్తున్న భక్తులకు ఎవరైనా ఆటో డ్రైవర్లు ఆటంకం కలిగించిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రైల్వే స్టేషన్ వంటి ప్రాంతంలో ట్రైన్ దిగి బయటకు వస్తున్న ప్రయాణికుడను ఆటో డ్రైవర్లు అడ్డగించి బాడుగకు అడిగితే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రయాణికుడు మీ వద్దకు వచ్చి మాట్లాడిన తర్వాతే మీరు ప్రయాణికులతో మాట్లాడవలెను. అలా కాకుండా మీ ఇష్టం వచ్చినట్లు రేట్లు చెప్పిన ప్రయాణికులను ఇబ్బంది పెట్టిన అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని బడతాయి. బస్టాండ్ లోంచి బయటకు వచ్చిన ప్రయాణికులను ఎవరైనా ఆటో డ్రైవర్ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకొని పడతాయి. తిరుమల తిరుపతి దేవస్థానానికి వస్తున్న భక్తులను ఎక్కువ డబ్బులకు డిమాండ్ చేస్తున్నట్లు మాకు ఎవరైనా ఫిర్యాదు చేస్తే అలాంటి పై డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడంతో పాటు ఆటో ను కూడా సీట్ చేయబడం జరుగుతుంది. ప్రయాణికుల పట్ల ఆటో డ్రైవర్లు మర్యాదగా వ్యవహరిస్తే మీకు గౌరవం పెరుగుతుంది. అట్లా కాదని భక్తులు పట్ల ఆటో డ్రైవర్లు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగింది.

# వి.ఎస్.యూలో యాంటీ ర్యాగింగ్ డే









**వెంకటాచలం, (పెన్ పవర్) ఆగస్టు 12**

వెంకటాచల మండలం కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మంగళవారం యాంటీ ర్యాగింగ్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. కె. సునీత, విశిష్ట అతిథిగా వెంకటచలం ఎస్ఐ ఎం. ఆంజనేయులు హాజరయ్యారు. రిజిస్ట్రార్ డా. కె. సునీత మాట్లాడుతూ....మా విశ్వవిద్యాలయంలో ర్యాగింగ్ ఫ్రీ కాంపస్ ఈ సౌహార్ద వాతావరణం యథావిధిగా కొనసాగేందుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలి. ర్యాగింగ్ అనేది కేవలం చట్టపరమైన నేరమే కాకుండా బాధితులపై మానసికంగా తీవ్ర ప్రభావం చూపుతుంది" అని తెలిపారు. విద్యార్థులు చదువులో మాత్రమే కాకుండా క్రమశిక్షణ, పరస్పర గౌరవం, సహకార భావనలో కూడా ముందుండాలని సూచించారు. "విద్యాసంస్థ ప్రతిష్ట మన అందరి చేతుల్లో ఉంది. సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా ఉండి స్నేహపూర్వక సంబంధాలను పెంపొందించాలని, సమస్యలు ఉంటే విభాగాధిపతులు, అధ్యాపకులు లేదా యాంటీ ర్యాగింగ్ సెల్‌ను సంప్రదించాలని సూచించారు. ఎస్ఐ ఎం. ఆంజనేయులు మాట్లాడుతూ.... ర్యాగింగ్ చట్టపరంగా శిక్షార్హమైన నేరం. దీనికి పాల్పడిన వారికి 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, ఆర్థిక జరిమానా విధించే అవకాశం ఉంది. అలాంటి చర్యల వల్ల విద్యార్థుల భవిష్యత్తు చెడిపోవచ్చు" అని హెచ్చరించారు. విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటే వెంటనే యాంటీ ర్యాగింగ్ కమిటీ లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. "ర్యాగింగ్‌లో పాల్గొనడం ధైర్యం కాదు, అది చట్ట విరుద్ధం. నిజమైన ధైర్యం అనేది స్నేహం, సహాయం, గౌరవం చూపడంలో ఉంటుంది" అని విద్యార్థులకు తెలిపారు. అలాగే, ర్యాగింగ్ నివారణకు పోలీసులు, యూనివర్సిటీ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు సమష్టిగా కృషి చేయాలని, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. తదుపరి, విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్. విజయ మాట్లాడుతూ...... ర్యాగింగ్ లేని కాంపస్ వాతావరణం కొనసాగడం విశ్వవిద్యాలయ గౌరవమని పేర్కొన్నారు. విద్యార్థులు పరస్పరం గౌరవం, స్నేహపూర్వకతతో మెలగాలని, ర్యాగింగ్ వంటి చెడు అలవాట్లకు తావివ్వకూడదని సూచించారు. విద్యార్థుల ప్రవర్తన విద్యాసంస్థ ప్రతిష్టను నిలబెడుతుందని తెలిపారు. కోఆర్డినేటర్ స్టూడెంట్ అఫైర్స్ డా. యం. హనుమారెడ్డి మాట్లాడుతూ..... ర్యాగింగ్ అంటే ఏమిటి, ర్యాగింగ్ వలన కలిగే అనర్థాలు, దానికి పాల్పడిన వారికి విధించే వివిధ రకాల శిక్షల గురించి వివరించారు. అనంతరం, అందరు విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడబోమని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో విభాగ అధిపతులు, అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు మరియు విద్యార్థులు పాల్గొనారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు ఏల్చూరి రామును సన్మానించిన టిడిపి నాయకులు





**కావలిపెన్ పవర్ ఆగస్టు 12**

కావలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నందిగామ టిడిపి అధ్యక్షులు ఏల్చూరి రాముని మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తట్టువర్తి వాసు మరియు ఆర్యవైశ్య సంఘ సెక్రెటరీ ఓరుగంటి రామకృష్ణ స్థానిక వడ్డీ పాలెం లో ఉన్న ఆయిల్ మిల్లు లో వారిని ఘనంగా సన్మానించి, సత్కరించారు. అనంతరం ఆర్యవైశ్య డైరెక్టర్ రాము మాట్లాడుతూ, రాష్ట్రములో తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్యులకు సముచిత స్థానం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కల్పిస్తున్నారని వారు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్నారని, రాబోవు రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలైన సూపర్ సిక్స్ పథకాలలో ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం కూడా అమలు చేయడానికి సిద్ధం చేస్తున్నారని తెలిపారు రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతున్నారని తెలిపారు. అలాగే తటవర్తి వాసు ఓరుగంటి రామకృష్ణ మాట్లాడుతూ, ఆర్యవైశ్య రాష్ట్ర డైరెక్టర్ మరియు నందిగామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాము ఇక్కడికి రావడం మా సన్మానాన్ని అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేటేటి వెంకట రమణారావు, వేమా రమేష్ బాబు, నాగసూరి వెంకటేశ్వరరావు, చెక్క అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల్ని నులిమేద్దాం... ఆరోగ్యాన్ని కాపాడుకుందాం...





**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగస్టు 12**

పెళ్లకూరు మండల వ్యాప్తంగా మంగళవారం నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ జితేంద్ర తెలిపారు. అందులో భాగంగా పెళ్లకూరు హైస్కూల్లో ఉన్న పిల్లలందరికీ ఆల్బెండజోల్ నులుపురుగుల (ఆల్బెండజోల్ మాత్రలు) పిల్లలందరికీ మింగించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రమీల రాణి మాట్లాడుతూ... నులిపురుగులు పిల్లల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయన్నారు. పిల్లల్లో నులిపురుగులు నిర్మూలించి రక్తహీనత నివారణ, శారీరక మానసిక ఎదుగుదలకు, పోషకాహార లోపం, పిల్లల్లో అలసట, బలహీనత వంటి సమస్యలను నిర్మూలించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ఎంపీడీవో ప్రమీల రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జితేంద్ర , పీహెచ్ఓ శివ రెడ్డి, హెచ్ వి రాజ్ కుమారి, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఇంచార్జ్ స్వర్ణలత, సెక్రెటరీ రామ ప్రభ, ఏఎన్ఎం నాగూరమ్మ, ఆశా లక్ష్మి, స్కూల్ టీచర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గోపసాని ప్రసాద్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**కావలి: పెన్ పవర్–( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 12**

కావలి పట్టణం టీచర్స్ కాలనీ కి చెందిన గోపసాని ప్రసాద్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మంగళవారం ప్రసాద్ నివాసానికి చేరుకొని ఆయన భౌతిక ఖాయాన్ని దర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యు లకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో 30వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక వార్డు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**అల్బెండజోల్ మాత్రల పంపిణీ చేసిన సూపర్వైజర్ విజయలక్ష్మి.**



**కావలి పెన్ పవర్–( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 12**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కావలి మండలం గౌరవరం గ్రామంలోని బీసీ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, నులిపురుగుల వల్ల పిల్లలు పోషకాహార లోపంతో బాధపడతారని, ఎదుగుదల మందగిస్తుందని తెలిపారు. వీటిని నివారించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. గ్రామంలోని ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ మాత్రలను తప్పకుండా వేయించాలని ఆమె కోరారు. నులిపురుగుల నివారణ వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, వారి చదువుపై కూడా దృష్టి పెట్టగలుగుతారని విజయలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర దేవస్థానానికి గొడుగులు పంపిణీ

**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 12**

శ్రీకాళహస్తీశ్వర దేవస్థానానికి చెన్నైకు చెందిన శ్రీమత్ రామానుజ కైనకర్య వారు గొడుగులను విరాళంగా ఇచ్చారు. ఆలయ అధికారి కృష్ణారెడ్డికి గొడుగులను అందజేశారు. వీటిని ఆలయ ఉత్సవాల సమయంలో లేదా ప్రత్యేక సందర్భాలలో వినియోగిస్తారు. దాతలకు ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేసి స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# యువతలో దేశ భక్తిని పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా - జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ








**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 12**

ప్రతి ఒక్కరిలో ముఖ్యంగా యువతలో దేశ భక్తిని పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జిల్లా అంతటా ఘనంగా నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ అన్నారు. ఒంగోలులోని ఎన్టిఆర్ కళా పరిషత్ భవనంలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల్ మేరకు జిల్లా వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. ప్రతి ఒక్కరిలో ముఖ్యంగా యువతలో దేశ భక్తిని పెంపొందించడంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలన్నదే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఎందరో మహనీయుల త్యాగఫలితమే మనకు స్వాతంత్ర్యం రావడం జరిగిందని, వారిని పేరు పేరునా వారి త్యాగాలను మనం స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మనం మనకోసం బతుకుతూ దేశం కోసం మనం ఏమి చేస్తున్నాం అని ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల్లో భాగస్వాములై దేశ భక్తిని, ఔనత్యాన్ని చాటుతూ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో జాతీయ పతాకంతో ర్యాలీలు నిర్వహిస్తూ పెద్ద ఎత్తున హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్దేశించిన షెడ్యుల్ ప్రకారం ఘనంగా నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ కార్యక్రమాలను ఆగస్టు ఈనెల 15 తేదీ స్వాతంత్ర్య దినోత్సవం వరకు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా దేశభక్తిని పెంపొందించేలా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ లక్ష్మీ ప్రసన్న, మెప్మా పిడి శ్రీహరి, స్పెషల్ డిప్యుటీ కలెక్టర్లు కుమార్, జాన్సన్, మెప్మా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఉప్పల దినేష్...



**కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 12**

కావలి మండల పరిధిలోని ఆముదాల దిన్నె పంచాయతీలో ఆ గ్రామానికి చెందిన యువకుడు గడ్డం రామయ్య, తండ్రి పేరు రామయ్య, పురుగుల మందు తాగి మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఆముదాలదిన్నె తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఉప్పల దినేష్ తన సొంత నిధులతో రామయ్య కు దహన సంస్కారాలు నిర్వహించారు. మానవత్వం ఉనికి కోల్పోతున్న పరిస్థితుల్లో వ్యక్తికి అంత్యక్రియలు చేయడం పట్ల గ్రామంలో సత్వర ప్రశంసలు వెలివెత్తుతున్నాయి. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ మా పంచాయతీలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకోవడానికి ముందుంటానని తెలిపారు. మా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆశయ సాధనలో నడుస్తూ మానవత్వాన్ని కాపాడతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో షేక్ రఫీ ,మోర్ల తిరుపతి స్వామి, రాము, చక్రపాణి, రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవం





**బోగోలు పెన్ పవర్ ఆగస్టు 12**

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా బోగోలు మండలం లో కప్ప రాళ్ల తిప్ప గ్రామంలో ఉన్న గురుకుల పాఠశాల, ముంగుమూరు పంచాయతీలోని ఎం,పీ,పీ పాఠశాల, బోగోలు పంచాయతీ రాజా వీ ధి లో ఉన్న ఎం,పీ,పీ పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు మంగళవారం కోరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, జువ్వలదిన్నె ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు డాక్టర్ కె, రామకృష్ణ, డాక్టర్ జిహారిక వారి ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు ఆల్మెండెల్; జోన్, నులిపురుగుల నివారణ టాబ్లెట్లను అందజేశారు. గురుకుల పాఠశాల ను రాష్ట్ర వైద్య పర్యవేక్షకులు రామ్మోహన్ సందర్శించి అక్కడ విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం లో భాగంగా; మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు ,జూనియర్ కళాశాలలో; విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేశామని తెలిపారు.మండలంలో మొత్తం విద్యార్థిని, విద్యార్థులు మొత్తం 7215 మంది ఉండగా వారిలో 7063 విద్యార్థులకు మందులు పంపిణీ చేశామని, అందుబాటులో లేని విద్యార్థులకు 20వ తారీఖున అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి హెచ్ ,ఎన్, పద్మావతి, సి ,హెచ్, ఓ , నజీమ్ మునిసా; ;,ఏ ,ఎన్ ,ఎం లు మార్తమ్మ , కోటేశ్వరమ్మ, మంగమ్మ, ఆశా వర్కర్లు ,లావణ్య ,దయామని, ఆరోగ్య సిబ్బంది పాపారావు, అంగన్వాడి; ఆశ వర్కర్లు,వైద్య సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు; తదితరులు పాల్గొన్నారు.

## కావలి తలసేమియా ఆసుపత్రికి ఉచిత సేవలు అందిస్తా

### ప్రముఖ వైద్యులు డాక్టర్ జ్యోతిప్రకాష్ రెడ్డి



**కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 12**

కావలి రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న తలసేమియా డే కేర్ సెంటర్ కు తన వైద్యసేవలు ఉచితంగా అందిస్తానని విజయవాడలోని రమేష్ హాస్పిటల్ కు చెందిన ప్రముఖ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ జ్యోతి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన రెడ్ క్రాస్ తలసేమియా ఆసుపత్రిని సందర్శించారు. నిర్వాహకులు ఆయన చేతుల మీదుగా తలసేమియా వారియర్స్ ( తలసేమియా బాధిత చిన్నారులు)కు మందులు, పౌష్టిక ఆహారం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తన మిత్రుడు తలసేమియా డే కేర్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ పామూరు శ్రీధర్ ఆహ్వానం మేరకు ఈ కేంద్రాన్ని సందర్శించ్చానని అన్నారు. నిర్వాహకుల అంకితభావం మరియు శ్రద్ధ తనను ఎంతగానో ఆకట్టుకుందని, కావలి లాంటి చిన్న పట్టణంలో ఎంతో వ్యయప్రయాసల కోర్చి తలసేమియా బాధిత చిన్నారులకు సేవలందించడం అద్భుతమని అన్నారు. తన మిత్రుడు డాక్టర్ పామూరు శ్రీధర్ లాగానే ఉచిత సేవలు అందిస్తానని అన్నారు. ప్రతి నెల మొదటి మంగళవారం, కావలికి వచ్చి తలసేమియా యోధులకు ఉచితంగా గుండెకు సంబందించిన ఎకో పరీక్షలు నిర్వహిస్తానని మాట ఇచ్చారు. కావలి రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి మాట్లాడుతూ ఈ ఉదారమైన సహాయం కేవలం వైద్య సేవ మాత్రమే కాదని, ఇది ఒక ఆశాకిరణం, దీనివల్ల మా వద్ద చికిత్స పొందుతున్న పిల్లలకు అత్యవసరమైన గుండె సంబంధిత సంరక్షణ, ప్రయాణ ఖర్చులు, ఇతర భారం లేకుండా అందుతుందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైద్యాధికారి డాక్టర్ పామూరు శ్రీధర్, రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ టి రమ్య, తలసేమియా నిర్వహణ కమిటీ సభ్యులు కల్లయ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కొండారెడ్డి, తలసేమియా చిన్నారుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## డి బి ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం



**కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 12**

కావలి పట్టణంలోని మద్దూరుపాడు వద్ద ఉన్న డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆవరణంలో మంగళవారం అంతర్జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుదీర్ నాయుడు మాట్లాడుతూ ఈ యువజన దినోత్సవం మొదటి వేడుకగా ఆగస్టు 12వ తేదీ నాడు ఐక్యరాజ్య సమితి అధికారికంగా ఈ దినోత్సవం యువతల సమస్యల పై అవగాహన పెంపొందించడానికి విద్యార్థిని విద్యార్థుల హక్కుల కోసం వాదించటానికి మరియు సామాజిక అభివృద్ధిలో వారి చురుకైన భాగస్వామ్యులను ప్రోత్సహించడానికి ఇది మంచి పరిణామం అని తెలియజేశారు. యువత సమస్యల పరిష్కారం కోసం సెమినార్లు మరియు వర్క్ షాపులు నిర్వహించాలని సూచించారు. యువతకి రేపటి ప్రపంచానికి రూపాశీసులని ఆయన తెలియజేశారు. యువత దేశ అభివృద్ధిలో సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించడంలో యువత కీలక పాత్ర పోషించిందని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టీవీ రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 12న ప్రపంచం అంతటా అంతర్జాతీయ యువ దినోత్సవాన్ని జరుపుకొంటాము అని దీనిని 1999 లో ఐక్యరాజ్య సమితి అధికారికంగా ప్రకటించింది అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువత సమస్యలు, అవకాశాలు, అభివృద్ధి లక్ష్యాలను గుర్తించి, యువత శక్తిని ప్రపంచ అభివృద్ధి కోసం మలచడమే యువదినోత్సవ ప్రధాన ఉద్దేశ్యం యువతకు విద్య, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక న్యాయం వంటి రంగాలలో అవగాహన కల్పించడం అన్నారు. ప్రభుత్వాలు, పౌర సమాజం, యువజన సంస్థలు కలిసి యువత కోసం కార్యాచరణ చేపట్టేలా ప్రోత్సహించడం లక్ష్యంగా దీనిని నిర్వహిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలన శాఖ అధికారి రమేష్ బాబు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ రమణయ్య,విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మెగా బి.ఆర్.సి సెంటర్‌లో ఘనంగా ప్రారంభమైన శిక్షణ తరగతులు



**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ ) ఆగస్టు 12**

కావలి రూరల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామం లో వై.మాధవరావు మెగా బయో ఇన్పుట్స్ రిసోర్స్ సెంటర్ లో ఈనెల 14వ తేదీ వరకు బాపట్ల, పల్నాడు, ఒంగోలు, గుంటూరు, నెల్లూరు, ఈ ఐదు జిల్లాల పరిధిలోని బి.ఆర్.సి యజమానులకు, సిబ్బంది, కి కొత్తపల్లి గ్రామంలో నిర్వహించే శిక్షణ తరగతులు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతులకు డి.పి.ఎం. రాజ్ కుమార్, ఎ.డి.ఎ. సిహెచ్ నాగరాజు, అడిషనల్ డి.పి.ఎం. మునిరత్నం, ఎస్ పి ఎం యు టీం మన్మోహన్, ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎ.డి.ఎ. సిహెచ్ నాగరాజు మాట్లాడుతూ బి.ఆర్.సి సెంటర్ విధులు, బాధ్యతలు వివరించారు 365 డి జి సి పాటించడం వలన కలుగు ప్రయోజనాలు వివరించారు. పి ఎం డి ఎస్ కిట్స్ తయారీ లో నాణ్యతంగా ఉండాలి అని తెలిపారు. డి.పి.ఎం. రాజ్ కుమార్ సార్వత్రిక సూత్రాలు వివరించారు. మెగా బిఆర్ సి సెంటర్ అవశ్యకత గురించి, 4 డేస్ సెడ్యూల్ గురించి మన్మోహన్ వివరించడం జరిగింది. మునిరత్నం బిఆర్ సి సప్త సూత్రాలు గురించి చెప్పడం జరిగింది. అదేవిధంగా ఎగ్ ఎమినో యాసిడ్, పంచగవ్య తయారు చేసే విధానం వై.మాధవరావు వివరించారు. అనంతరం ఏటీఎం ఫీల్డ్ మరియు %జు% గ్రేడ్ ఫీల్డ్ వేసే విధానం లైవ్ ఫీల్డ్ చూపించడం జరిగింది. కళావతి మెంటార్ పి ఎం డి ఎస్ ఫీల్డ్ లో క్రాప్స్ చూపిస్తూ పి ఎం డి ఎస్ వేసుకోవడం వలన కలుగు ప్రయోజనాలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం సిబ్బంది ఎం టి. సిహెచ్ భవాని, కళావతి మెంటార్, ఏ.ప్రభాకర్ మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో విధులు నిర్వహించాలి

### డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ రాహుల్ దేవ్ శర్మ






**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జూలై 12**

శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులందరూ నిబద్ధతతో నిజాయితీతో తమ విధులు నిర్వహించి అబ్కారి శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. స్థానిక పోలీస్ కళాశాల నందు గత మూడు నెలలుగా శిక్షణ పొందిన అబ్కారి శాఖ సీఐలు, ఎస్సైలు, ఏ ఈ ఎస్ ఎల్ గా పదోన్నతి పొందిన వారికి వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా జాయింట్ కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ నాగలక్ష్మి డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు అసిస్టెంట్ కమిషనర్ దయాసాగర్ ఎక్సైజ్ సుపరింటెండెంట్ ఎస్కే ఆయేషా బేగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదోన్నతి పొందిన అధికారులను అభినందించారు.

## ఎన్ఎన్ఆర్ రియల్ ఎస్టేట్ అండ్ డెవలపర్స్ సంస్థ ప్రారంభోత్సవంలో పాల్గొన్న దారపనేని

**కనిగిరి ఆర్సీఇన్చార్జి, పెన్ పవర్, ఆగస్టు 12**

రాజధాని అమరావతిలోని మందడం గ్రామంలో మంగళవారం నూతనంగా నర్రా నారాయణ స్థాపించిన ఎన్ఎన్ఆర్ రియల్ ఎస్టేట్ అండ్ డెవలపర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా నర్రా నారాయణ దారపనేనికి దుశ్శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా దారపనేని మాట్లాడుతూ చిన్ననాటి, చిరకాల మిత్రులైన నర్రా నారాయణ కనిగిరి ప్రాంతానికి సుపరిచితుడని, నారాయణ వ్యాపార సంస్థ ప్రారంభోత్సవంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, నారాయణ ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గల్లా శ్రీనివాసరావు, వంగా నాగిరెడ్డి, నూతంగి లక్ష్మీనారాయణ, బాల కాయల గోపాలరావు, కనిగిరి, ఉదయగిరి ప్రాంత వాసులు, పలువురు రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు, సన్నిహిత మిత్రులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని నర్రా నారాయణకు అభినందనలతో పాటు శుభాకాంక్షలు తెలిపారు.

## నులిపురుగుల్ని నులిమేద్దాం... ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

**శ్రీ కాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 12**

తొట్టంబేడు మండల వ్యాప్తంగా మంగళవారం నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వైద్యాధికారి లహరి తెలిపారు. అందులో భాగంగా తొట్టంబేడు మండలం సాంబయ్యపాలెం హై స్కూల్ మరియు అన్ని అంగన్వాడి పాఠశాలలు మరియు ఎలిమెంటరీ పాఠశాలలు, హైస్కూల్లో ఉన్న పిల్లలందరికీ ఆల్బెండజోల్ నులుపురుగుల (ఆల్బెండజోల్ మాత్రలు) మాత్రలు పిల్లలందరికీ మింగించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి లహరి మాట్లాడుతూ... నులిపురుగులు పిల్లల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయన్నారు. పిల్లల్లో నులిపురుగులు నిర్మూలించి రక్తహీనత నివారణ, శారీరక మానసిక ఎదుగుదలకు, పోషకాహార లోపం, పిల్లల్లో అలసట, బలహీనత వంటి సమస్యలను నిర్మూలించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం డాక్టర్ లహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి పూజ, పీహెచ్ఎన్ సంపూర్ణ, హెల్త్ సూపర్వైజర్ ధనమ్మ, లిఖిత్ కుమార్, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడి టీచర్లు, స్కూల్ టీచర్లు పాల్గొని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.







# సమస్యల పరిష్కారం అధికారులకు పట్టదా..

## ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలకు సర్పంచులకు సమాచారం ఇవ్వరా -మండల సర్వసభ్య సమావేశంలో అధికారులపై సర్పంచులు ఫైర్





**పెన్ పవర్ తర్లుపాడు ఆగస్టు 13**

తర్లుపాడు మండలంలోని వివిధ శాఖల అధికారుల పని తీరుపై మంగళవారం జరిగిన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు విషయాలపై చర్చించారు. సమస్యలు నివేదిస్తే పట్టించుకోవడం లేదని సర్పంచులు మండిపడ్డారు. ప్రభుత్వ పరంగా నిర్వహించే కార్యక్రమాల గురించి తమకు కనీస సమాచారం ఇవ్వడం లేదని సర్పంచులు ధ్వజమెత్తారు. సమావేశానికి రాని అధికారుల గురించి కలెక్టర్ కి ఫిర్యాదు చేయాలన్నారు. గ్రామాల్లోసమస్యలు పరిష్కరించ లేనప్పుడు ఈ సమావేశాలు ఎందుకని పలువురు ప్రశ్నించారు. వెలుగు ఏపిఎం రమేష్ అవినీతికి పాల్పడినట్లు గత సమావేశాలలో అధికారులకు తెలిపిన చర్యలు శూన్యమని కేతగుడిపి సర్పంచ్ డి పెద్ద మస్తాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా నెల ముందు సర్పంచ్ల తీర్మానం చేశామన్నారు. వైసీపీ సర్పంచ్ అనే సాకుతో తమకు సమాచారం ఇవ్వలేదని పలువురు వైసిపి సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏపిఎం రమేష్ తన సొంత నిర్ణయాలతోనే సమావేశాలు నిర్వహిస్తూ కనీసం సర్పంచ్ కి సమాచారం కూడా ఇవ్వడం లేదని మీర్జా పేట ఎంపీటీసీ దేవిరెడ్డి పార్వతి తెలిపారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత గ్రామల అభివృద్ధికి నిధులు ఇచ్చిన సందర్భమే లేదన్నారు. పలువురు ఎంపీటీసీలు సర్పంచులు వీధిలైట్లు కూడా వేయలేని పరిస్థితుల్లో సర్పంచులు ఉన్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. తమ పంచాయతీల లో సొంత ఖర్చులతో గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తున్నట్టు తెలిపారు. మండల సమావేశంలో గ్రామాల్లో సమస్యలపై అడిగితే అధికారులు వైసిపి మద్దతు దారులు అని నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలు పురుగుమందులు కొనుగోలు చేసిన రైతులు రసీదులను భద్రపరుచుకోవాలి

**బేస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు 12**

బేస్తవారిపేట మండలంలోని పూసలపాడు,ఒందుట్ల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ రఫీక్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ రఫీక్ మాట్లాడుతూ మొక్కజొన్న పైరును విత్తన ఉత్పత్తి కొరకు సాగు చేసే రైతులు విత్తనోత్పత్తి కంపెనీ ప్రతినిధుల నుండి అగ్రిమెంట్ తీసుకున్న తర్వాతనే సాగు చేయాలని తెలియజేసినారు. అలాగే ఎరువుల దుకాణాల నందు విత్తనములు ఎరువులు పురుగు మందులు మొదలైనవి ఏవి కొనుగోలు చేసిన దుకాణ యజమానుల నుండి అడిగి రసీదులు పొందవలెనని అలా తీసుకున్న మసీదులను మరియు ప్యాకెట్లను భద్రంగా ఉంచుకోవాలని తెలియజేసినారు.ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద మన ప్రకాశం జిల్లా కు వరి కంది ఎండుమిరప మినుము సజ్జ పైర్లను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకానికి ఆగస్టు 14వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని, కావున పై పైర్లు వేసిన రైతులందరూ మీసేవ కేంద్రాల నందు క్రాఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి పీఎం ఎఫ్బి వై పథకంలో నమోదు చేయించుకోవాలని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో,రైతు సేవ కేంద్రాల సిబ్బంది వ్యవసాయ విస్తరణాధికారి ఎన్ ఆది గణేష్ మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగ పరుచుకోవాలి

### మండల వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి



**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 12**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగపరచుకోవాలని మండల వ్యవసాయ అధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోరారు మంగళవారం నాడు మండలంలోని పొదిలి ఒ5, బుచ్చనపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని రైతులతో వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి సమావేశం జరిపి, ప్రభుత్వాల పథకాలను వివరించారు. అలాగే రైతులు సాగుచేసిన పంటల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా వారికి అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బందితోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రై సైకిల్ ను పంపిణి చేసిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 12**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు మండలం, వెంగలరెడ్డిపల్లె గ్రామానికి చెందిన దివ్యాంగురాలైన షేక్ హుస్సేన్ భీ కి స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ట్రై సైకిల్ ను పంపిణి చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా వెంగళరెడ్డి పల్లె గ్రామంలో ఇంటింటికి పర్యటిస్తున్న ఎమ్మెల్యే దృష్టికి హుస్సేన్ బి ట్రై సైకిల్ అవసరమని తెలియచేయగా, ఎమ్మెల్యే తనకు ట్రై సైకిల్ అందచేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు నేడు ట్రై సైకిల్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు గ్రామ నాయకులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, రాచర్ల మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగనంద్, సొసైటీ బ్యాంకు చైర్మన్ గోపిరెడ్డి జీవన్ రెడ్డి, జయరామిరెడ్డి, చిన్న, తదితరులు పాల్గోన్నారు.

## కొమరోలు నుంచి హైదరాబాద్‌కు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం పట్ల సర్వత్రా హర్షం

*ప్రతిరోజు రాత్రి 8:45 గంటలకు కొమరోలు నుంచి బయలుదేరనున్న గిద్దలూరు ఆర్టీసీ డిపోకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు.*

*బస్సు ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఒంగోలు రీజినల్ మేనేజర్ కు,*

*గిద్దలూరు ఆర్టీసీ డిపో మేనేజర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్న ప్రయాణికులు.*

**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 11**

కొమరోలు నుంచి హైదరాబాద్ వరకు ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేయడం పట్ల కొమరోలు మండల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కొమరోలు నుంచి గిద్దలూరు, నంద్యాల, కర్నూలు మీదుగా హైదరాబాద్ వరకు గిద్దలూరు ఆర్టీసీ డిపోకు చెందిన ఎక్స్ప్రెస్ బస్సు ఉండేది. ఆ బస్సులో కొమరోలు మండలానికి ఐదు రిజర్వేషన్ సీట్లు కేటాయించారు .అయితే అప్పట్లో కొమరోలు నుంచి హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణికుల సంఖ్య తక్కువగా ఉండటంతో సదరు బస్సును కొంతకాలం తర్వాత రద్దు చేశారు. దీంతో కొమరోలు మండలం ప్రయాణికులు హైదరాబాద్ వెళ్లేందుకు అప్పట్లో గిద్దలూరు వరకు వెళ్లి అక్కడి నుంచి రిజర్వేషన్ చేయించుకొని హైదరాబాద్ కి వెళ్లేవారు. కాగా గత దశాబ్ద కాలంగా కొమరోలు నుంచి హైదరాబాద్కు వెళ్లేందుకు ట్రావెల్స్ బస్సులు ఏర్పాటు కావడంతో ప్రయాణికులు వాటిల్లో ప్రయాణాలు సాగిస్తున్నారు. అయితే ట్రావెల్స్ బస్సులలో సీజన్లవారీగా టికెట్ల రేట్లు భారీగా పెంచుతున్నప్పటికీ మరొక మార్గం లేకపోవడంతో కొమరోలు మండల ప్రయాణికులు అధిక టికెట్ ధరలను భరిస్తూ హైదరాబాద్ కు రాకపోకలు సాగిస్తూ వస్తున్నారు. ఇప్పటికీ కొమరోలు నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు తిరిగి వచ్చేందుకు ప్రతిరోజు దాదాపు 5,6 ట్రావెల్స్ బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. వాటిల్లో ప్రతిరోజు సగటున 15 నుంచి 20 మంది వరకు ప్రయాణికులు రిజర్వేషన్లు చేయించుకుని వెళ్తున్నారు. ట్రావెల్స్ బస్సులు కడప జిల్లా పోరుమామిళ్ల నుంచి వచ్చి రాత్రి 8 గంటల నుంచి 9 గంటల లోపు కొమరోలు లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5 గంటలకు హైదరాబాదుకు చేరుతున్నాయి .కాగా, కొమరోలు మండల ప్రయాణికుల విజ్ఞప్తి, మరియు పలువురు ప్రజాప్రతినిధుల కోరిక మేరకు కొమరోలు మండల ప్రయాణీలు కొమరోలు నుంచి హైదరాబాదుకు వెళ్లేందుకు ఒంగోలు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ఆదేశాల గిద్దలూరు ఆర్టీసీ డిపో మేనేజర్



మౌనిక సోమవారం నుంచి సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేశారు. సదరు బస్సు గిద్దలూరు నుంచి రాజుపాలెం, ఎడమకల్లు మీదుగా కొమరోలు కు చేరి రాత్రి 8: 45 గంటలకు కొమరోలు లోని చెక్ పోస్ట్ వద్ద నుంచి బయలుదేరి తాటిచెర్ల మోటు, బేస్తవారిపేట, కంభం, మార్కాపురం, ఎర్రగొండపాలెం, సాగర్ మీదుగా ప్రయాణించి మరుసటి రోజు ఉదయం 5:30 గంటలకు హైదరాబాదులోని బీహెచ్ఈఎల్ కు చేరుతుందని గిద్దలూరు డిపో మేనేజర్ మౌనిక పెన్ పవర్ ప్రతినిధికి తెలిపారు. కావున కొమరోలు మండల ప్రయాణికులు తక్కువ టికెట్ ధరలతో, తాము కొమరోలు నుంచి హైదరాబాద్ వరకు ఏర్పాటు చేసిన ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సులో సుఖమయమైన ,సురక్షితమైన ప్రయాణం చేయవలసిందిగా గిద్దలూరు డిపో మేనేజర్ మౌనిక కోరారు.

## కొండేపల్లి, శివరాంపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది





**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగస్టు 12**

మార్కాపురం మండలంలో ని కొండేపల్లి, శివరాంపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని బుజ్జి బాయ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు ఈ పంట నమోదును గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు కలిసి ఈ పంట నమోదు ప్రక్రియ చేయించుకోనాలని తెలియజేశారు. ఈ పంట నమోదు చేసుకోవడం వలన ప్రకృతి వైపరీత్యాల వలన కలిగేటువంటి పంట నష్టపరిహారము, వేసినటువంటి పంటను మద్దతు ధరకి అమ్ముకోవడానికి, పంటల బీమా వర్తిస్తుందని తెలిపారు. అదేవిధంగా కౌలుకు వేసుకునేటువంటి ప్రతి కౌలు రైతు కూడా ఈ పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. పంట సాగు చేసిన ప్రతి రైతు పంటల బీమా పథకం కింద మీ పేరును నమోదు చేసుకోగలరని తెలియజేశారు . వరి 860, కంది 430, ఎండుమిరప 4500, మినుములు 205 ఎకరానికి ప్రీమియం మన సిఎస్సి సెంటర్లో నమోదు చేయించుకోవాలని, పంటల బీమా రెండు రోజుల్లో ముగిస్తుందని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకుల దగ్గర సోయింగ్ సర్టిఫికేట్ తీసుకొని ఇన్సూరెన్స్ కట్టవలెనని తెలిపారు . అన్నదాత సుఖీభవ పథకం కింద ఎన్పీసీఐ ఇన్ ఆక్టివ్ మరియు లింకు కాని రైతులు వారి యొక్క రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఎన్పిసిఐ లింకుచేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా ఈ పంట నమోదు ప్రక్రియలో మార్కాపురం ఏవో పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే ఇంటూరి సమక్షంలో వైసీపీని వీడి తేదేపాలో చేరిక



**వలేటివారిపాలెం పెన్ పవర్ ఆగస్టు 12**

మండలంలోని అంకభూపాలపురం గ్రామానికి చెందిన 6 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ముందుగా పార్టీలో చేరిన ప్రగడ మాలకొండయ్య, ప్రగడ నర్సింగరావు, ప్రగడ మాల్యాద్రి ప్రగడ మాధవ, నారాయణ వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు యువ నాయకులు విద్యాశాఖ మరియు ఐటి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి మరియు సంక్షేమాన్ని చూసి తెలుగుదేశం పార్టీ ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారనితెలిపారు. పాత కొత్త నాయకులు అందరూ కలిసి పార్టీ బలోపేతాని కృషి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమానికి ఆకర్షితులై వైసీపీ పార్టీ రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని భవిష్యత్తులో ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీలో కష్టపడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి గ్రామంలో కృషి చేస్తామని పార్టీలో చేరిన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు ప్రగడ శ్రీనివాసులు, ప్రగడ మోహన్ పాల్గొన్నారు.

## అతివృష్టి, అనావృష్టి ల్లో పంటకు పరిహారం, బీమా వర్తించాలంటే పంట ఈ నమోదు తప్పనిసరి

### మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్ రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 12**

గిద్దలూరు మండలంలో అంబవరం, వెంగళరెడ్డి పల్లె గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఖరీఫ్ 2025-26 కి సంబందించి ఈ-పంట నమోదు కార్యక్రమం ఇంకా కొనసాగుతుందని. రైతులు అందరూ తప్పనిసరిగా ఖరీఫ్ సీజన్లో వేసిన ప్రతి ఒక్క పంటను నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ-పంట నమోదు చేసుకోవడం వలన అతివృష్టి మరియు అనావృష్టి వచ్చినప్పుడు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం ద్వారా అందించే నష్టపరిహారం, పంటల భీమా, మద్దతు ధర, సున్నా వడ్డీ తదితర ప్రభుత్వ సహాయలు అందాలంటే తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేసుకొని ఉండాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కి సంబందించి ఇంకా ఎవరికి ఐనా నగదు జమ కానీ యెడల గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి గ్రీవెన్స్ నమోదు చేసుకోవాలని తెలిపారు. గ్రామ సభ అనంతరం ఆముదం, పత్తి మొదలైన పంటలు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ఆ పంటలలో వచ్చు చీడ పీడలు, వాటి నివారణ చర్యలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు హనుమంత రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## ఆధునిక యాంత్రికరణతో వ్యవసాయంలో మెలుకువలు



**వలేటివారిపాలెం పెన్ పవర్ ఆగస్టు 12**

మండలంలోని నలదళపూరు, కలవల్ల గ్రామాల్లో వ్యవసాయ అధికారి కె. వి. శేషారెడ్డి గమ ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులను ఉద్దేశిస్తూ ఆధునిక మెళుకువలు యాంత్రీకరణ తో వ్యవసాయ రంగం లో తక్కువ పెట్టుబడి పెట్టి మార్కెట్ కి అనువైన పంట రకాలను ఎంచుకొని ఎక్కువ దిగుబడితో ఆదాయం పెంచుకోవచ్చని సూచించారు. ఈ పంట నమోదు నమోదు వల్ల ఉపయోగాలు వివరిస్తూ గ్రామంలో ఉన్న ప్రతి సెంటు భూమి నమోదు చేయించుకోవాలి కోరారు. వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వే, మరియు వ్యవసాయ యంత్రాల సర్వే లో స్వచ్ఛందంగా పాల్గోవాలని కోరారు. ఈకార్యక్రమం లో గ్రామా వ్యవసాయ సహాయకులు బి సాయి చరణ్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ ను కలిసిన ఎంపీపీ మూడమంచి వెంకటేశ్వర్లు

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 12**

వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మంగళవారం తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయంలో సి ఎస్ పురం ఎంపీపీ మూడమంచి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం పుష్పగుచ్చం అందజేసి శాలువతో సన్మానించారు ఈ సందర్భంగా ఎంపీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కనిగిరి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు గురించి మాట్లాడి చర్చించినట్లు తెలిపారు పార్టీ కార్యకర్తలతో నిత్యం మమేకమవుతూ పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అండగా ఉంటూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు మాజీ ముఖ్యమంత్రి జగన్ ను కలిసిన వారిలో జిల్లా ట్రేడ్ యూనియన్ మాజీ అధ్యక్షుడు మేకల బాలు యాదవ్, బోయమడుగుల సర్పంచ్ బొట్ల చిరంజీవి, సింగిల్ విండో మాజీ చైర్మన్ పెరుగు సుబ్బరామయ్య, చెర్లోపల్లి మాజీ సర్పంచ్ పులిమి ఆదినారాయణ, బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు ఉన్నారు.

